విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : గత నాలుగు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా కోరారు. స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చాంద్ బాషా మాట్లాడుతూ సదరన్ ద్వారా మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న, ఆడియాలిజిస్టు వద్ద పెండింగ్‌లో ఉన్న సర్టిఫికెట్లను త్వరగా క్లియర్ చేయాలని కోరారు. స్పందించిన ఆమె 5వ తేదీలోపు అన్ని క్లియర్ చేస్తామని హామీ ఇచ్చినట్లు చాంద్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కేవీఎస్ శివారెడ్డి, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగర శాఖ కార్యదర్శి కె.సాంబశివారెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి కోటాసాహెబ్, జిల్లా సహాయ అధ్యక్షులు సయ్యద్ మహబూబ్ బాషా, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

అండర్-19 క్రీడా పోటీలకు ఎంపికలు

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరానికి అండర్-19 బాలబాలికలకు వివిధ అంశాలలో క్రీడా పోటీల కోసం ఎంపికలు నిర్వహిస్తున్నట్లు డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31న చింతాయపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఫెన్సింగ్, రగ్బీ క్రీడలు, నవంబర్ 2న ప్రభుత్వ జూనియర్ కళాశాల పిట్టలవానిపాలెంలో బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్, 3న డీఎస్ఏ స్టేడియం బాపట్లలో షటిల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 2004 జనవరి 1వ తేది తర్వాత పుట్టి ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదివే విద్యార్థులతో పాటు ఏపీఆర్జేసీ, సోషల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్స్‌లలో చదువుతున్న బాలబాలికలు ఆయా క్రీడా పోటీల నిర్వహణ తేదీలలో ఉదయం 8 గంటల కల్లా తమ ఆధార్ కార్డు, ఎస్ఎస్‌సీ మార్క్స్ మెమో ఒరిజినల్ సర్టిఫికెట్లను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు 98499 67983కు సంప్రదించాలని తెలిపారు.

ఉత్సాహంగా 'వరల్డ్ స్ట్రోక్ డే అవేర్నెస్ వాక్ కాంపెయిన్'

విశాలాంధ్ర-గుంటూరు : వరల్డ్ స్ట్రోక్ డేను పురస్కరించుకొని నగరంలోని ప్రముఖ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో లక్ష్మీపురం మెయిన్ రోడ్డు మదర్ థెరిస్సా విగ్రహం నుంచి హాస్పిటల్ వరకు శనివారం వరల్డ్ స్ట్రోక్ డే అవేర్నెస్ వాక్ కాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేయర్ కావటి మనోహర్ నాయుడు ప్రారంభించారు. కార్పొరేటర్ బోడపాటి ఉషారాణి కిషోర్ కుమార్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత, రమేష్ హాస్పిటల్ న్యూరాలజీ చీఫ్ డాక్టర్ కుమార వేలు, డాక్టర్ కార్తీక్, పలువురు వైద్యులు, వారి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

రేపటి నుంచి 'అమ్మాయిగారు' ధారావాహిక

విశాలాంధ్ర-గుంటూరు : ఈ నెల 31వ తేది నుంచి జీ తెలుగులో ఒక విభిన్న కథాంశంతో 'అమ్మాయిగారు' ధారావాహిక ముందుకు రాబోతుంది. సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 9.30 గంటలకు ప్రసారం కానున్న ధారావాహికలో తండ్రి ప్రేమ కోసం తపన పడే కూతురు, కూతురిని దూరంగా పెట్టే తండ్రి, ఈ ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు ప్రతి ఒక్కరికి నచ్చుతాయని సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అమ్మాయిగారు సీరియల్ని సూపర్ స్టార్ మహేష్, ఆయన కుమార్తె సితార లాంచ్ చేశారు. రూప, ప్రతాప్ సూర్యదేవ్, రాజు అనే మూడు పాత్రల చుట్టూ కథ తిరుగుతుంది. సీరియల్లో కీలకపాత్రలో నటించిన నిషా రవికృష్ణన్ మాట్లాడుతూ అమ్మాయిగారు కథ చాలా ప్రత్యేకమైనదని, ప్రధానంగా ఇది తండ్రికూతుళ్ల మధ్య బంధం, అనుబంధాలను ఆవిష్కరిస్తుందన్నారు. ఈ సీరియల్‌కు కూడా ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని ఆశిస్తున్నానని అన్నారు.

మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల కొత్త లాకుల వద్ద శనివారం మృత్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర మత్యకార సంఘం కార్యదర్శి మోపిదేవి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. సమితి విద్య, వైద్యం, భక్తి, గ్రంథాలయం, మత్స్యకార, స్వయం ఉపాధి ఆటలపై పని చేస్తుందన్నారు. గ్రామాల్లో మత్స్యకార సమస్యలను పై వివరాలు అడిగి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అడిగి తెలుసుకుంటున్నామన్నారు. జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులుగా బొమ్మిడి వెంకటేశ్వరావు ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో బ్రహ్మానందం, వెంకటేశ్వర రావు, తిమ్మ శంకర్రావు, వల్లభనేని శేషగిరి, నడికుడిది శ్రీనివాసరావు, లంకె శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, వల్లభనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొక్కలు పెంచుదాం.. ఆరోగ్యాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-మంగళగిరి : పర్యావరణ పరిరక్షణ కోసం విరివిరిగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని నిర్మల హైస్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జ్ఞాన సౌందరి పేర్కొన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్మలా హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని పర్యావరణానికి తోడ్పడుతున్నారని వివరించారు. మొక్కలు నాటడం ద్వారా ఆక్సిజన్ లభిస్తుందని, వాతావరణ సమతుల్యం, కాలుష్య నివారణ కోసం పచ్చని చెట్లు అవసరమని గుర్తుచేశారు. ప్రతి విద్యార్థి మొక్కను నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని సూచించారు.

మరణంలోనూ భర్తకు తోడు..

విశాలాంధ్ర-తాడికొండ : వారిది అన్యోన్య జీవితం ఒకరిని విడిచి మరొకరు ఉండలేరు. 50 ఏళ్లుగా కలిసిమెలిసి జీవించిన ఆ భార్యాభర్తలు ఏకకాలంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం బడేపురం గ్రామానికి చెందిన అద్దేపల్లి జపనీయ(70) రోజు గోంగూర కట్టలు అమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు. గడిచిన 30యేళ్లుగా ఇదే వృత్తి. రోజు మాదిరిగానే శుక్రవారం గోంగూర కట్టలు తీసుకొని ఇంటికి చేరాడు. జలుబు చేయడంతో టాబ్లెట్ వేసుకున్నాడు. అనంతరం ఇంటికి ఎదురుగా ఉన్న స్థలంలో మలవిసర్జనకు వెళ్లి కుప్పకూలిపోయాడు. గమనించిన భార్య కుమారి భర్తను పైకి లేపే ప్రయత్నం చేసింది. ఎంతసేపటికి లేవపోవడంతో చనిపోయాడని భావించిన భార్య కుమారి సైతం కుప్పకూలి అక్కడనే మరణించింది. భార్యాభర్తలు ఒకే చోట మృతి చెందడంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. వారికి ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుటుంబాన్ని శాసనసభ్యులు ఉండవల్లి శ్రీదేవి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శనివారం సాయంత్రం సమాధి కార్యక్రమం జరిగింది.

అవకాశవాదం వీడితేనే సమస్యల పరిష్కారం: పార్థసారథి

విశాలాంధ్ర - గుంటూరు : ప్రజలలో మార్పు వచ్చి సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ అవకాశవాదాన్ని విడనాడినప్పుడే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వైవీఎస్‌బీజీ పార్థసారథి తెలిపారు. స్థానిక విద్యానగర్ ఎక్స్‌టెన్షన్ ఏరియా సుగాలి కాలనీలో శనివారం న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీస్ క్యాంప్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చట్టాలపై అవగాహన వుండాలని, సహజ న్యాయ సూత్రాలను గౌరవిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించే పనులు చేయరాదని అన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వారి హక్కులకు భంగం కల్గినపుడు న్యాయ స్థానాలను ఆశ్రయించడంపై అవగాహన కల్పించడం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీస్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాలు నివసిస్తున్న ప్రాంతమైన సుగాలి కాలనీలో ఈ క్యాంపు నిర్వహించడం ద్వారా క్షేత్రస్థాయిలో వున్న సమస్యలను తెలుసుకొని వాటికి జిల్లా యంత్రాంగం సహకారంతో పరిష్కార మార్గం చూపిస్తారన్నారు. మనస్పర్థలు, పట్టుదల వల్ల కోర్టులలో కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయన్నారు. గుంటూరు జిల్లాలోనే దాదాపు 88 వేల కేసుల వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆస్తి వివాదాలు, భార్యభర్తల మధ్య గొడవలు తదితర రాజీ పడదగ్గ కేసులు వీటిలో 40 వేల వరకు వున్నా యని, న్యాయ సేవాధికార సంస్థ కల్పిస్తున్న ఫ్రీ సెటిల్మెంటును సద్వినియోగపరచుకుని దారులు పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నల్గొండ నుంచి వలస వచ్చి రహదారుల ప్రక్కన నివసిస్తున్న 101 కుటుంబాలకు మున్సిపల్ అధికారులు అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో ఉన్న ఎకరా 2.46 సెంట్ల భూమిలో సుగాలి కాలనీని ఏర్పాటు చేసి ఇళ్ళు కేటాయించారన్నారు. తల్లితండ్రులు పిల్లలను చక్కగా చదివించి వారి భవిష్యత్తుకు మంచి బాట వేయాలన్నారు. అదనపు జిల్లా న్యాయమూర్తి, ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు జడ్జ్ రామ్ గోపాల్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేస్తున్నదని, వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫిజ్ మాట్లాడుతూ సుగాలి కాలనీలో బాల్య వివాహాలతో పాటు, భార్య భర్తల మధ్య గొడవలు, రాత్రి వేళ్లలో మద్యం త్రాగి ఆకతాయిల ఆగడాలపై పోలీసులు స్టేషన్లలో ఎక్కువగా కేసులు నమోదు అవుతున్నాయన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్ మాట్లాడుతూ న్యాయ సేవలు అవసరమైన వారికి చట్టాలపై అవగాహన కల్పించి ఉచితంగా న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుందన్నారు. నగర కమీషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ సుగాలి కాలనీ లో సీసీ రోడ్ల ఏర్పాటుకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఏవైనా సమస్యలు వుంటే స్థానిక సచివాల యాల్లో దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిష్కరి స్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, అధికారులు, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు, సుగాలి కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి: కమిషనర్

విశాలాంధ్ర - గుంటూరు : జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. పేరేచర్లలోని జగనన్న లేఅవుట్‌ని నగరపాలక సంస్థ ఇంజినీరింగ్, హౌసింగ్ అధికారులతో కలిసి శనివారం కమిషనర్ పరిశీలించి ఇళ్ల నిర్మాణ పనుల వేగవంతంపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్దిదారులు ఇంటి నిర్మాణం చేసుకోవాలని నగరపాలక సంస్థ తోడ్పాటు అందిస్తామని తెలిపారు. లేఅవుట్స్‌లో అంతర్గత రహదారుల ఏర్పాటు వేగవంతం చేయా లని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. కాంట్రా క్టర్ ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యానికి తగిన విధంగా పనులు చేయాలన్నారు. ఎమినిటీ కార్యదర్శులకు లబ్దిదారుల మ్యాపింగ్, వివరాల సేకరణ, ఆన్ లైన్ కోసం అడ్మిన్, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ కార్యదర్శులు సచివాలయ వాలంటీర్లు సహకరించాలని స్పష్టం చేశారు. సచివాలయాల వారీగా కార్యదర్శులు హౌసింగ్ పనిలో ఉండేలా టెలి కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేయాలని అడిషనల్ కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం కమిషనర్ చుట్టగుంట సెంటర్‌లో మేజర్ అవుట్ ఫాల్ డ్రైన్‌ని పరిశీలించి వర్షా కాలంలో డ్రైన్ ఓవర్ ఫ్లో అవ్వడం వలన చుట్టుపక్కల వారికి ఇబ్బంది కల్గుతుందని డ్రైన్ విస్తరణ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్.ఈ. భాస్కర్, ఈ.ఈ. సుందర్రామిరెడ్డి, డి.ఈ.ఈ. రమేష్ బాబు, హౌసింగ్ ఈ.ఈ. శంకర్రావు, డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.లు పాల్గొన్నారు.

విక్టర్ ప్రసాద్‌పై కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : జాతి పిత మహాత్మాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విక్టర్ ప్రసాద్‌పై కేసు నమోదు చేయాలని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తా న్‌వలి డిమాండ్ చేశారు. రాజీవ్‌గాంధీ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్వేషాలను రేకెత్తించే వ్యాఖ్యలు చేయడాన్ని సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి విక్టర్ ప్రసాద్‌పై కేసు నమోదు చేయాలన్నారు. తనను పదవిలో నుంచి తొలగిస్తే అమలాపురంలో జరిగిన ఘట నలు పునరావృతం అవుతాయని బెదిరించడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. వెంటనే విక్టర్ ప్రసాద్ చేత తన పదవికి రాజీనామా చేయించి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ మాట్లాడుతూ విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో 30న ఉదయం 10.30 గంటలకు హిమని సెంటర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పెద్దఎత్తున నిరసన తెలియజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు షేక్ కరీం, మల్లెల మోషే, ఇస్మాయిల్, పిల్లి శ్రీను, చిన్నా, కోటి, రాధాక్రిష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉపాధ్యాయులపై కేసులు రద్దు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : పల్నాడు జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షుడు బెజ్జం సంపత్ కుమార్, మరో నలుగురు సీపీఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలనీ ఏపీటీఎఫ్(1938) గుంటూరు జిల్లా శాఖ డిమాండ్ చేస్తున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందు వెళాంగణిరాజు, మేకల సుబ్బారావు ఒక సమావేశంలో తెలిపారు. ఉపాధ్యాయ సంఘ నాయుకులను సీపీఎస్ పేరుతో పాత కేసులలో, తాజా అరెస్టు వారెంట్‌లు జారీచేయడం అన్యాయమని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్షసాదింపు చర్యలో భాగంగానే వారికి అరెస్టు వారెంట్లు జారీచేయడం జరిగిందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టెబోయిన నర్సింహారావు అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ జె.విజయానంద్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మోపిదేవి శివశంకర రావు, నగర ప్రధాన కార్యదర్శి అడ్డగట్ల జోజప్ప, జిల్లా నాయకులు ఓ.నాగార్జున, గణేష్, ఆలా సురేశ్, నాగమల్లేశ్వరావు, సాయి మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

జ్వరం వ్యాధి కాదు..

విశాలాంధ్ర-గుంటూరు : జ్వరం వ్యాధి కాదని, జ్వరానికి కారణమైన వ్యాధిని గుర్తించి తక్షణమే చికిత్స చేస్తే నయమవుతుందని ప్రముఖ జనరల్ ఫిజీషియన్ వైవీఎస్ ప్రభాకర్ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జీఎంఏ ప్రాంగణంలో 'జ్వరాలు-కారణాలు-నివారణ-చికిత్స' అనే అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జ్వరాలు రావడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. అంటువ్యాధులలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, స్క్రబ్ టై పస్, లెప్టో స్పైరా, టీబీ వంటివి ఆటో ఇమ్యూన్ వ్యాధులు, క్యాన్సర్ జ్వరాలకు కారణమవుతాయన్నారు. తొలుత జ్వరాలకు కారణం తెలుసుకోవాలని, ఆ తరువాతే చికిత్స అందిస్తే ప్రయోజనం ఉంటుందని వెల్లడించారు. డాక్టర్ వి.హరికృష్ణ మాట్లాడుతూ జ్వరం కారక వ్యాధులను నిర్ధారించేందుకు నేడు అనేక ఆధునిక పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రముఖ డాక్టర్ శనక్కాయల భాను ఉదయ్ శంకర్ మాట్లాడుతూ వృద్ధుల్లో వచ్చే వ్యాధుల్లో లక్షణాలు భిన్నంగా ఉంటాయని, అందుకనే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అవయవాల పనితీరును బట్టి చికిత్సలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ చర్చా కార్యక్రమానికి ఐఎంఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా డాక్టర్ ఎం.నాగేంద్ర ప్రసాద్, డాక్టర్ డి.సుధీర్ బాబు, ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గార్లపాటి నందకిషోర్, ఐఎంఏ గుంటూరు జిల్లా శాఖ కార్యదర్శి డాక్టర్ వెలగా మహేష్, ఉపాధ్యక్షులు డాక్టర్ శివకుమార్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి.అమర లింగేశ్వరరావు, పలువురు సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

12 నుంచి వీవీఐటీ బాలోత్సవ్

విశాలాంధ్ర-గుంటూరు : వీవీఐటీ బాలోత్సవ్-2022 వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో నవంబర్ 12 నుంచి 14 వరకు మూడు రోజులపాటు వేడుకలు నిర్వహించనున్నట్లు వీవీఐటీ కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. ఈ సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన ప్రచార ప్రతులను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీ బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ కండె గిరిబాబు, వీవీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకత నైపుణ్యాలను వెలికి తీసేందుకు వీవీఐటీ బాలోత్సవ్ ఒక మంచి వేదికని, వారిలోని ఒత్తిడిని దూరం చేసి ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలగచేయటానికి బాలోత్సవ్ దోహదపడుతుందని అన్నారు. ఈ బాలోత్సవ్ ద్వారా తెలుగు సంస్కృతి, సాంప్రదాయం, విశిష్టత ప్రాముఖ్యతను ముందు తరాలకు తెలియపరచవచ్చని తెలిపారు. బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ కండె గిరిబాబు మాట్లాడుతూ మూడు రోజుల పాటు 20 అంశాలు 59 విభాగాలుగా ఈ పోటీలు నిర్వహించనున్నామని, ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితియ, తృతీయ స్థానాలు, రెండు ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో వక్తృత్వం, తెలుగు పద్యం, తెలుగులోనే మాట్లాడుదాం, శాస్త్రీయ, జానపద నృత్యం, సంగీతం వంటి సాంస్కృతిక అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు బాలోత్సవ్ సంధానకర్త బి.జగదీష్ 7386225336ను సంప్రదించాలని కోరారు.

ఈవీఎంల భద్రతలో రాజీ తగదు..

విశాలాంధ్ర - గుంటూరు : రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మాస వారి తనిఖీలలో బాగంగా శనివారం గుంటూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్ సీళ్ళను, ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామంలో వ్యవసాయ మార్కెట్‌లో భద్రపరచిన వీవీపాట్స్ గోడౌన్ సీళ్ళను జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖరరావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని డిఆర్డీఓ కే. చంద్రశేఖరరావు ఆదేశించారు. గుంటూరు ఆర్డీఓ ప్రభాకర రెడ్డి, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు, ఫిరంగిపురం తహశీల్దార్ పద్మనాభుడు, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్. వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఇఇ గుంటూరు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు సిద్దార్థ, రెవెన్యూ సిబ్బంది. పాల్గొన్నారు.

రైతాంగ ప్రయోజనాలకు 'విద్యుత్ బిల్లు' విఘాతం : కేవీవీ

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణ పేరుతో తీసుకొచ్చిన 2023 విద్యుత్ బిల్లు రైతాంగ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నాయని ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి టి.బాబురావు అధ్యక్షత వహించారు. రానున్న రోజుల్లో రైతులు, విద్యుత్ వినియోగదారుల మీద తీవ్ర భారం పడుతుందన్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చే రాష్ట్రాల మీద ఒత్తిడి తెచ్చి, ఉచిత విద్యుత్ రద్దుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 22 ద్వారా రాష్ట్రంలో 18 లక్షల వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే పని ప్రారంభించిందని ప్రసాద్ అన్నారు. ఇందుకోసం రూ.6 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నారని, రైతులను మోసం చేసి ఉచిత విద్యుత్‌కు మంగళం పాడే ప్రయత్నం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. యూపీఏ ప్రభుత్వంలో ఎంఎస్ స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చేయకపోవడం వల్ల రైతాంగం ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల రేట్లు నియంత్రించే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో రైతులు పంట విరామం ప్రకటించారన్నారు. పొలాల్లో విద్యుత్ షాక్ గురై మృతి చెందిన రైతు కుటుంబాలను పట్టించుకునే నాథుడు లేడన్నారు. విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్ సుబాబుల్, జామా యిల్ రైతులకు టన్నుకు రూ.5 వేలు మద్దతు ధర ఇస్తామని ప్రకటించి మోసం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలపై దేశవ్యాప్తంగా అన్ని రైతు సంఘాలను కూడగట్టి రాష్ట్రాల్లో గవర్నర్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామన్నారు. రైతాంగ ప్రయోజనాల దృశ్య రైతుల ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సుబాబు, జామాయిల్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వి.హనుమారెడ్డి, మిర్చి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసునూరు రమేష్ బాబు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము, పల్నాడు జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, వైదన వెంకట్‌లు పాల్గొన్నారు.

షాదీ తోఫా పథకానికి నిబంధనలు రద్దు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : షాదీ కా తోఫా పథకానికి విధించిన కఠిన నిబంధనలు తక్షణమే రద్దు చేయాలంటూ ముస్లిం మైనారిటీల మహాధర్నా పేరిట శనివారం గుంటూరు జిల్లా కలక్టరేట్ ఎదుట జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మైనారిటీ నాయకులు షేక్ నాయుబ్ కమాల్ మాట్లాడుతూ గత ఎన్ని కల్లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ముస్లింలు వైసీపీని నమ్మి 151 సీట్లు రావటంలో కీలకపాత్ర వహించారన్నారు. ముస్లింలకు ఒక్క పార్లమెంట్ సీటు ఇవ్వకపోయినా జగన్ రెడ్డి చెప్పిన మాయమాటలను గుడ్డిగా నమ్మిన ముస్లింలను నిలువునా నమ్మించి వంచించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. పేద ముస్లిం బిడ్డల పెళ్లికోసం గత ప్రభుత్వం ఇచ్చిన యాభై వేల తోడు మరో యాభై వేలు ఇస్తానంటూ ఎంతో నమ్మకంగా ఇచ్చారని ఇప్పటివరకు ఒక్క ముస్లిం బిడ్డకి కూడా ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. ముస్లింలకు జరుగుతున్న అన్యాయంపై నోరు మెదపని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాలాంటి నేతలు ముస్లిం ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శి షేక్ జిలాని మాట్లాడుతూ ముస్లింలపై జగన్ రెడ్డి చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలను రాజకీ యంగా, సామాజికంగా జగన్ రెడ్డి అణగదొక్కు తున్నారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వడ్రాణం మార్కండేయబాబు, బండారు రవికాంత్, చిల్లపల్లి శ్రీనివాస్, ఇస్లాం భేగ్, పార్వతి నాయుడు, పద్మావతి, లక్ష్మీ దుర్గ, బిట్రగుంట మల్లిక, విజయలక్ష్మి, ఉప్పు వెంకట రత్తయ్య, అడపా మాణిక్యాలరావు, కిరణ్, నారదాసు ప్రసాద్, నెరేళ్ల సురేష్, ఖాసీం సైదా, తవిటి భావన్నారాయణ, కోమలి, జ్యోతి, అనసూయ, నాగలక్ష్మి, హరి చందన తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి డీఎస్పీ సతీమణి భౌతికకాయానికి సీపీఐ నివాళి

విశాలాంధ్ర - మంగళగిరి : విశ్రాంతి డిఎస్పి బి.విజయ్ కుమార్ సతీమణి విజయ కుమారి (65) శనివారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై విజయకుమారి మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. విజయ్‌కుమార్ 1997 సంవత్సరంలో మంగళగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పని చేశారు. పట్టణంలోని ఇప్పటం రోడ్లో ఉండే అపార్ట్మెంట్ వద్ద విజయ్ కుమారి భౌతికకాయానికి సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శులు కంచర్ల కాశయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి, మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు డి శ్రీనివాస్ కుమారి, సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు,సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం పట్టణ కార్యదర్శి వరకు సభ్యులు ఎం బాలాజీ, రైతు సంఘం మాజీ నాయకులు పి నరసింహ రావు,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

ఏఎన్‌యూలో సతీష్‌రెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - గుంటూరు : భారత దేశ రక్షణ శాఖ మంత్రి సైంటిఫిక్ సలహాదారు డా. జి.సతీష్ రెడ్డి శనివారం సాయంత్రం ఆచార్య నాగార్జున యూనివర్శిటీకి వచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ రాజశేఖర్, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. సతీష్‌రెడ్డిని కలసిన వారిలో గుంటూరు ఆర్డీఓ ప్రభాకర రెడ్డి, పెదకాకాని తహశీల్దార్ రత్నం, ఏఎన్‌యు అధికారులు ఉన్నారు.

రుణ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి..

విశాలాంధ్ర-తెనాలి : ఆర్థిక అవసరాల దృష్ట్యా లోన్ యాప్‌ల నుండి డబ్బు అపుగా తీసుకుంటే ఆ తర్వాత ఎదురయ్యే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని, ఇలాంటి లోన్‌ల వలన కొన్ని ప్రాంతాల్లో ఆత్మహత్యలు జరుగుతున్నాయని గుంటూరు జిల్లా ఐటీ కోర్ ఇన్‌చార్జి పోలీస్ అధికారి వెంకట కృష్ణ చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం వివిధ అంశాలపై వారం వారం నిర్వహిస్తున్న అడగండి చెపుతాం చర్చా కార్యక్రమం శనివారం స్థానిక రత్న ఫార్చ్యూన్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. సినీ దర్శకుడు, కార్యక్రమ నిర్వాహకులు దిలీప్‌రాజా సమన్వయ కర్తగా వ్యవహరించారు. సెల్‌ఫోన్ నుండి వ్యక్తిగత సమాచారాన్ని కాంట్రాక్ట్స్, గ్యాలరీ, మీడియా, లొకేషన్, పర్మిషన్, ఆధార్, పాన్ కార్డు, ఓటీపీల ద్వారా సేకరించడం ఇలాంటి సైబర్ నేరగాళ్ల చేసే తొలి ప్రయత్నమని వెంకటకృష్ణ తెలిపారు. లోన్ యాప్‌లు సహజంగా వారం రోజుల్లో తిరిగి చెల్లించే విధంగా పది వేల రూపాయలకు ఏడు వేల రూపాయల నగదు ఇస్తారని, తిరిగి వారం రోజుల్లో చెల్లించకపోతే మరో వారం రోజులు రోజుకో విధంగా హింసిస్తారని చెప్పారు. ముందుగా బంధువులకు, స్నేహితులకు డబ్బు చెల్లించలేదని ఫోన్ కాంటాక్ట్స్‌లో ఉన్న అందరికీ మెజేస్ చేస్తారని, ఆ తర్వాత రోజున ఫోటో షేర్ చేస్తూ నపుంసకుడు అని మోసగాడు అని పరువు తీస్తారని వివరించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ రవీంద్ర కుమార్ చర్చలో పాల్గొంటూ ఆర్బీసి అనుమతి లేని లోన్ యాప్‌లు 600పైగా ఉన్నాయని చెప్పారు. సాధారణంగా బ్యాంకులు అపు తిరిగి చెల్లించే స్థితి ఉన్నవారికి మాత్రమే కొన్ని డాక్యుమెంట్లను తీసుకుని తక్కువ డ్డీకి అపులు ఇస్తారని అయితే లోన్ యాప్‌లు ఎలాంటి డాక్యుమెంట్లు అడగకుండానే అపులు ఇస్తామని వెంట పడుతున్నారంటే అందులో మోసం జరుగుతుందనే ఆలోచన ప్రజలకు రావాలని ఆయన సూచించారు. సైబర్ నేరాలపై నిరంతర నిఘా ఉందని తెలిపారు. తెలుగు లెక్చరర్ జి.ఎఫ్.కిరణ్‌కుమార్, పినపాటి సురేష్‌బాబు, కొక్కిలిగడ్డ కిరణ్‌కుమార్, మన్నే సత్యనారాయణ, యోగానందలు అడిగిన ప్రశ్నలు అడిగారు. చర్చా కార్యక్రమంలో మిల్టరీ ప్రసాద్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర - తాడేపల్లి : వడ్డేశ్వరం హత్యాయత్నం కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు తాడేపల్లి రూరల్ సీఐ శేషగిరిరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సీఐ మీడియాతో మాట్లాడుతూ వివాహ వేడుకలో జోజి బాబు, సిసింద్రీ, శ్యాంబాబుల మధ్య మొదలైన గొడవ హత్యయత్నానికి దారి తీసిందన్నారు. ఈవెంట్‌కి వచ్చిన అమ్మాయిలను టీజ్ చేస్తూ తనతో కలిసి డ్యాన్స్ చేయాలని జోజి బాబు అడిగటంతో సిసింద్రీ నిరాకరించాడని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో కక్ష పెంచుకుని జోజి బాబాపై సిసింద్రీ, శ్యాంబాబు కత్తితో పొడిచారని తెలిపారు. నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్లు సిఐ శేషగిరరావు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు నారాయణ, రమేష్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KANCHARLA CHANDRA SEKHAR RAO** (Old Name) S/o. KANCHARLA SAMBAIAH, R/o. D.No.60-11-809, Chatti Vari Veedhi, Old Guntur, Guntur - 522001, Guntur District, A.P. Have changed my name to **KANCHARLA CHANDRA SEKHARA RAO.** Hereafter my name is known as **KANCHARLA CHANDRA SEKHARA RAO.**

మహారాజ శ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు

E.P. 77/2013, O.S 276/2010

బిట్వీన్:
మేకల శివుడు - D.HR
వర్సెస్
గంగుల వెంకటేశ్వర్లు వగైరా - J.D.R లు.

ఈ దిగువ షెడ్యూలు ఆస్తి ది. 17-11-2022న ఉదయం 10-30 గంటలకు శ్రీకోర్టు వారు వేలం వేయుదురు. ఆసక్తి కలిగిన పాట దారులుశ్రీ కోర్టు వారి షరతులకు లోబడి పాల్గొనవలయును.

షెడ్యూలు : ఐటమ్ నెం-1 : నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్, మాచర్ల సబ్ రిజిస్టార్ ఆఫీస్, దుర్గి మండలం, తేరాల గ్రామంలోని డోర్ నెం 4-115 గల మట్టి కప్పుతో ఉన్న ఇంటికి హద్దులు : తూర్పు : బజారు, పడమర : దాసరి యశోదయ్య, దక్షిణం : అంకిపల్లి అర్జున ఉత్తరం : దాసరి ఆదెమ్మ.
D.H.R విలువ .... రు. 40,000/-
అమీనా విలువ .... రు. 100,000/-

ఐటమ్ నెం- 3 : వెల్దుర్తి మండలం పట్ల వీడు గ్రామం సర్వే నెంబర్ 130లో గల ఎ 2-39 సెంట్ల భూమికి హద్దులు :తూర్పు : గంగుల కృష్ణయ్య, పడమర :గంగుల వెంకటేశ్వర్లు, దక్షిణం :డొంక, ఉత్తరం : రమణాల ఏడుకొండలు.
D.H.R విలువ రు. 20,000/-
అమీనా విలువ రు. 150,000/-

ఐటమ్ నెం-4 : వెల్దుర్తి మండలం మండాది గ్రామం సర్వేనెంబర్ 6 లో గల ఎ 2-30 సెంట్లు భూమికి హద్దులు : తూర్పు : గంగుల సిద్దయ్య, పడమర : మండాది రంగయ్య, దక్షిణం : కోటిరెడ్డి కుంట, ఉత్తరం : ఏకశిరి పిన్నయ్య
D.H.R విలువ .... రు.20,000/-
అమీనా విలువ .... రు. 150,000/-

వేలం తేది. 17-11-2022
ఫరదర్ హియరింగ్ : 24-11-2022

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గట్ల సత్యనారాయణ రెడ్డి
న్యాయవాది, మాచర్ల.

రీసర్వేతో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర-శావల్యాపురం : భూ వివాదాలను పరిష్కరించి రైతులకు శాశ్వత భూహక్కును కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని ఇంచార్జీ కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు. ముందుగా మండలంలోని గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి మార్గంలో కనమర్లపూడి గ్రామం వద్ద ప్రభుత్వం నూతనంగా నిర్మించనున్న వేబ్రిడ్జి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మండలంలో జరుగుతున్న రీసర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సహకారంతో రీ సర్వే పనులు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆర్డిఓ మర్రెడ్డి శేసిరెడ్డి, తహశీల్దార్ షేక్ జాన్ సైదులు, ఆర్ఐ పేరిసోముల నాసరయ్య, మండల డిప్యూటీ సర్వేయర్ తుంగా శ్రీనివాసరావు, వీఆర్వోలు మంగయ్య, రాధా తదితరులు ఉన్నారు.

వెంకటరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్లు వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి శనివారం విజయపురి సౌత్‌లోని అల్లు వెంకటరెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లు వెంకట రెడ్డి తుది శ్వాస వరకు పేద ప్రజలకు సేవలు అందించారన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, మత్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎరిపల్లి వెంకటేశ్వర్లు, బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, మండల మాజీ అధ్యక్షుడు గుండాల శ్రీను, అడెపు కోటయ్య, మైలపల్లి దేవుడు, మైలపల్లి అప్పల రాజు, పెంటిబోయిన నూకరాజు, పాలికి బాలస్వామి, పవన్, చోడిపల్లి అప్పలరాజు, గోసల జగదీష్ పాల్గొన్నారు.

ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ : పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు పెదకాకాని శంకర కంటి హాస్పటల్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో శనివారం 745 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన వారికి మందులు, ఉచితంగా కళ్ళజోళ్లను శంకర్ కంటి ఆసుపత్రి సిబ్బంది ద్వారా అందజేశారు. ముఖ్యఅతిథిగా జీవీ ఆంజనేయులు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాలొన్నారు. శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ జీవీ రమణ రావు, టీడీపీ సీనియర్ నాయకులు రొడ్డా వీరంజనేయ రెడ్డి, గన్నమనేని వెంకయ్య, మక్కెన కొండలు, వాసిరెడ్డి లింగ మూర్తి, పులి నాగరాజు, సౌదగర్ జాని బాషా, జానీ భాష, మరిడి సురేషు తదితరులు పాల్గొన్నారు.

పోలియో నిర్మూలన అందరి బాధ్యత..

విశాలాంధ్ర-తాడేపల్లి : రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో 5కె పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ పోలియో నివారణ కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తాడేపల్లి సాయిబాబా గుడి వద్ద నుంచి ప్రకాశం బ్యారేజి వరకు 5కె రన్ నిర్వహించారు. తాడేపల్లి తహశీల్దార్ వాకా శ్రీనివాసులరెడ్డి పాల్గొని జండా ఊపి రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పోలియో పూర్తిగా నివారించారని, అమెరికా దేశంలో పోలియో వైరస్ కనపడటం వలన రోటరీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మరల పోలియో నిర్మూలనా కార్యక్రమాలు చేపడ్తుందని అన్నారు. కేఎల్ యూనివర్సిటీ ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, రోటరాక్ట సభ్యులు, రోటరీ జిల్లా పోలియో నిర్మూలనా విభాగ బాధ్యులు సరిపుడి అనిల్, యలమంచిలి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల దొంగల ముఠా హల్చల్..

ధ్వంసం చేసి వైర్లు చోరీ
రైతుల ఆందోళన

విశాలాంధ్ర-దుర్గి : రైతాంగానికి కొత్త కష్టాలు వచ్చి పడ్డాయి. సాగుకు వినియోగించే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు రాత్రికి రాత్రే మాయమవుతున్నాయి. రైతులు ఆరుగాలం శ్రమించి సాయంత్రం పొలం నుంచి ఇంటికి వెళ్తారు. అయితే వారు వెళ్లేటప్పుడు మోటార్లకు విద్యుత్ సరఫరా చేస్తూ ఉండే ట్రాన్స్‌ఫార్మర్లు... తిరిగి ఉదయం వచ్చేసరికి అక్కడ... ఆ ఆనవాళ్లు కూడా ఉండటం లేదు. దీంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది... మండలంలో వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలించే ముఠా సంచరిస్తుంది. గత నాలుగు రోజుల క్రితం గుర్తుతెలియని దొంగలు దుర్గిలోని నాగార్జున శిల్ప కళాశాల ఎదురుగా అడవి డొంక వెళ్లే రహదారి ప్రక్కన స్వామి కుంట దగ్గర ఉన్న అక్కెం వెంకటేశ్వర్లు పొలంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లను పగలకొట్టి దానిలో ఉన్న రాగి వైరు తీసుకుని మిగిలిన పరికరాలను అక్కడే వదిలి వెళ్లారు. పొలానికి వెళ్లిన రైతుకు ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసమైన పరికరాలు కంటపడ్డాయి. దీంతో రైతు అవాక్కయ్యాడు. కటకం చిన వెంకటయ్య, నక్కన బోయిన లక్ష్మయ్య(దుర్గి), తురకా వెంకయ్య (ఓబులేశునిపల్లె), బోబ్బా వెంకట్రామిరెడ్డి(ఆత్మకూరు) లకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్ చోరీకి గురికావడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం చేసి, అందులోని రాగి వైర్లు చోరీ చేశారని బాధిత రైతు

చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్

వైర్లు తీసుకుని అక్కడే వదిలిన విడిభాగాలు

అక్కెం వెంకటేశ్వర్లు పోలీసులకు, ట్రాన్స్‌కో ఏఈకి ఫిర్యాదు చేశారు. దొంగలు పగలే రెక్కీ నిర్వహించి రాత్రి సమయంలో చోరీలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ ట్రాన్స్ టఫార్మర్లను స్తంభాలకే బిగించి వెల్డింగ్ చేయిస్తున్నారు. అయినా చోరీలు ఆగకపోవడం గమనార్హం. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చిన్న చిన్న తప్పిదాలతో రైతులు కరెంటు షాక్ గురై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చాలానే జరిగాయి. ఇంత ప్రమాదకంగా ఉండే ట్రాన్స్ ఫార్మర్లను దొంగలు ప్రాణాలు ఫణంగా పెట్టి ఎత్తుకెళ్లడం అందర్నీ విస్మయానికి గురిచేస్తోంది. ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌లో ధ్వంసం చేస్తే... అందులో నుంచి 25 కేజీల కాపర్ వైరు దొంగలకు లభిస్తుంది. దీన్ని మార్కెట్లో విక్రయిస్తే కిలోకు రూ.400 నుంచి రూ.500లు వస్తాయి. మిగతా విడిభాగాలను పాత ఇనుప సామాన్లకు అమ్ముకుంటే మరో రూ.5 నుంచి రూ.6వేలు వస్తాయి. దీనిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాల్సి ఉందని రైతులు కోరుతున్నారు.

కొత్త ట్రాన్స్‌ఫార్మర్ తెచ్చుకోవాలంటే సమయం పడుతుంది: అక్కెం వెంకటేశ్వర్లు, బాధిత రైతు

పోయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్తది రావాలంటే సమయం పడుతుందని విద్యుత్ అధికారులు చెబుతున్నారని, అది కూడా ఖర్చుతో కూడుకున్నది. దీంతో అప్పటికే వేసిన పంటలు ఎండిపోయి మరో రకమైన నష్టం జరుగుతుందని బాధిత రైతు వాపోతున్నారు.

ఎలక్ట్రికల్ ఏఈ రాంబాబును విశాలాంధ్ర విలేకరి వివరణ అడుగగా ట్రాన్స్‌ఫార్మర్లు చోరీలకు గురైనట్లు రైతులు తన దృష్టికి తెచ్చారని, రైతులు రాత్రి పూట అప్పుడప్పుడు వెళ్లి చూసుకోవాలని గ్రామాల్లో దండోరా వేయించామని, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లకు సమయం పడుతుందని చెప్పారు.

ముగిసిన తరల్ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-అమరావతి : రెండు విడతలుగా ఎస్ఆర్‌కేహెచ్ పాఠశాలలో జరుగుతున్న టీఏఆర్ఎల్ శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. తరల్ శిక్షణా తరగతులకు మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావు కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరించగా గుంటుపల్లి శ్రీనివాసరావు, కోడూరు కోటేశ్వరరావు, షేక్ జానీ బేగంలు మండల ఆర్పీలుగా శిక్షణ పొంది ఉపాధ్యాయులకు టీఏఆర్ఎల్‌కు సంబంధించి తెలుగు, గణిత సామర్థ్యాలపై శిక్షణనివ్వడం జరిగింది. అనంతరం నేర్చుకున్న విషయాలను ముగింపు రోజున వాట్సాప్ ద్వారా పరీక్ష ఫీడ్ బ్యాక్ ఫాం విడుదల చేసి ఉపాధ్యాయులకు ప్రతిభ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఫీల్డ్ ట్రిప్లో భాగంగా మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ఎన్‌వీ పాలెంలో నెలకొల్పిన ఆర్గానిక్ ఫార్మర్స్ కేంద్రానికి తీసుకెళ్ళి సేంద్రియ ఎరువులు ద్వారా పండించే పంటలు, అక్కడ తయారౌతున్న బలవర్ధకమైన వివిధ ఆహార పదార్థాలు గురించి టెక్నీషియన్లతో ఉపాధ్యాయులకు అవగాహన కల్పింపజేయుట జరిగింది. శిక్షణా కేంద్రాలో నేర్చుకున్న తరల్ సామర్థ్యాలలో ప్రతి అంశం సులభతర పద్ధతిలో విద్యార్థులకు బోధించటానికి తమకు ఎంతగానో తోడ్పడతాయని శిక్షణార్థులు పొన్నపల్లి మారుతీ రవిశంకర్, దాసరి లూర్థుమేరీలు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ కృష్ణ హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మాజేటి సీతారామాంజనేయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ నందూరి శోభారాణి, ఎంఆర్సీ సిబ్బంది భాషా, భూలక్ష్మి, ప్రసన్నకుమార్, మెసేంజర్ పద్మా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మారథన్ పరుగు పందెంలో కారుమంచి వాసి ప్రతిభ

విశాలాంధ్ర-శావల్యాపురం : బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వారు శనివారం పంజాబ్‌లోని అమృతసర్ వద్ద నుంచి పాకిస్తాన్ బోర్డర్ వరకు నిర్వహించిన 42 కిలోమీటర్లు మారథాన్ పరుగు పందెంలో శావల్యాపురం మండలం కారుమంచికి గ్రామానికి చెందిన పోలా అంకమ్మరావు ఉత్తమ ప్రతిభ కనపర్చి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సందర్భంగా నిర్వహించిన పరుగుపందెంలో అంకమ్మరావు 5వ స్థానం సాధించడంతో పాటు రూ.50 వేల పారితోషికం, ప్రశంసాపత్రాన్ని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఉన్నతాధికారులు, ప్రముఖ బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి చేతుల మీదగా అందుకున్నాడు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన మారథన్ పరుగు పందేలలో అంకమ్మరావు అత్యుత్తమ ప్రతిభ కనపర్చి మొదటి స్థానం సాధించాడు. గ్రామ పెద్దలు అతనికి అభినందనలు తెలిపారు.

వార్డులో పర్యటించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణంలోని 31వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ షకీలా దస్తగిరి ఆ వార్డు కౌన్సిలర్ మునగాల లక్ష్మిరెడ్డితో కలిసి పర్యటించారు. వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఇరువురు జరగవలసిన పనులపై అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. గతంతో పోల్చుకుంటే వార్డులో ఎనలేని అభివృద్ధి జరిగిందని, ఇది కౌన్సిలర్ ఘనతగా షకీలా తెలిపారు. ప్రస్తుతం వార్డు అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు వార్డు అభివృద్ధికి కేటాయిస్తామన్నారు. నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశామని నేడు చైర్‌పర్సన్ చేతుల మీదుగా ప్రారంభించామని లక్ష్మిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సోము వెంకటేశ్వర రెడ్డి, నరాలశెట్టి శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరెడ్డి, కేజై కృష్ణారెడ్డి, ఎస్‌కే కాసిం, జానీ, రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు ఏసుపాదం మృతి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : అచ్చంపేట మండల పరిధిలోని కోనూరు గ్రామ వైసీపీ నాయకులు నందిగం ఏసుపాదం శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకర్రావు ఏసుపాదం భౌతికయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శంకర్రావు మాట్లాడుతూ గత ఎన్నికలలో వైసీపీ తరఫున గెలుపు కోసం కృషి చేశారని, ఏసుపాదం మరణం పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల జడ్పీటీసీ సభ్యులు జి.భాస్కర్ రెడ్డి, ఎంపీపీ రామా నాయక్, మండల వైసీపీ నాయకులు సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర సంబంధమే ప్రాణం తీసింది..

విశాలాంధ్ర-చిలకలూరిపేట రూరల్ : వివాహేతర సంబంధంతో మహిళ హత్యకు గురైన సంఘటన శనివారం వెలుగు చూసింది. పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం ఉదయం మండలంలోని తాతాపూడి పంట పొలాల్లో మహిళ మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం వచ్చింది. రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గంటల వ్యవధిలోనే కేసును చేధించారు. చిలకలూరిపేట పట్టణంలోని మేదరబజారులో నివాసం ఉండే షేక్ బాజి(26), రఫీలకు ఐదేళ్ల క్రితం వివాహమైంది. ఏడాదిలోపే వారి మధ్య మనస్ప

ర్థలు రావటంతో విడిపోయి వేరుగా ఉంటున్నారు. అయితే బాజికు వివాహానికి ముందే బొప్పూడికి చెందిన ముల్లా హుస్సేన్‌వలితో వివాహేతర సంబంధం ఉంది. ఇతనికి భార్య, ఇరువురు పిల్లలు ఉన్నారు. బాజి భర్తతో విడిపోయిన తర్వాత హుస్సేన్‌వలితో సంబంధం కొనసాగిస్తూ వస్తుంది. తరచూ తనను వివాహం చేసుకోవాలని గొడవపడుతుం దేది. ఇదే విషయంపై శుక్రవారం రాత్రి వివాదం జరగగా అద్దె ఇంటి వద్ద ఘర్షణ ఇష్టం లేని హుస్సేన్‌వలి మాట్లాడుకుందామని బైక్‌పై ఎక్కించుకొని తాతపూడి పంట పొలాల వైపుకు తీసుకువెళ్లాడు. అక్కడ మరోసారి ఘర్షణ జరగటంతో హుస్సేన్‌వలి ఆమెపై దాడి చేసి కొట్టి పరారయ్యాడు. బాజి అక్కడికక్కడే మృతి చెందింది. శనివారం ఉదయం స్థానికులు ఇచ్చిన సమాచారంతో రూరల్ సీఐ వై.అచ్చయ్య, ఎస్ఐ రాజేష్‌లు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి సోదరుడు షేక్ జిలాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుమందు పిచికారి వాహనం మంజూరు

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల పరిధిలోని గుండ్లపాడు గ్రామానికి చెందిన జెవీశెట్టి శ్రీను అనే వ్యవసాయదారునికి రూ.16.5 లక్షల విలువగల పురుగుమందు పిచికారి వాహనాన్ని బ్యాంక్ అధికారులు శనివారం అందించారు. ఈ సందర్భంగా నాబార్డ్ ఏజీఎం కార్తీక్, పల్నాడు జిల్లా ఎస్‌బీఐ ఆర్ఎం రాధేశ్యాం మాట్లాడుతూ ఎటువంటి పూచికత్తులు లేకుండా తిరిగి లోను చెల్లించే విధంగా సబ్సిడీతో ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, పవర్ టిల్లర్లు దరఖాస్తు పెట్టుకున్న వారికి ఇస్తున్నామని అన్నారు. లోను సమయంలో దీనికి మూడు పర్సెంట్ వడ్డీ మాత్రమే ఉంటుందన్నారు. మాచర్ల ఎస్‌బీఐ మేనేజర్ ఎస్.కృష్ణారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పక్షవాతంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టర్ : ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎంఏఎం కాలేజీ చైర్మన్ ఎం.శేషగిరిరావు ప్రారంభించారు. పక్షవాతంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో నెల్లూరు హాస్పిటల్ వివాహకులు డాక్టర్ నెల్లూరి రమేష్ ఆధ్వర్యంలో 150 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ బి.అనూష, ఎం.శేషగిరిరావు, నెల్లూరు రత్తయ్య, బి.అప్పయ్యలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

విశాలాంధ్ర-వినుకొండ : శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు పట్టణంలోని 31వ వార్డు సందర్శించి నూతనంగా నిర్మించిన డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి సతీమణి 30వ వార్డు కౌన్సిలర్ షేక్ షకీల సందర్శించారు. డ్రైనేజీ పనులను చూసి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంఎల్ రెడ్డి, ఏఈఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రమేష్‌కు 'కవిరత్న' బిరుదు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణానికి చెందిన ప్రముఖ కవి, విశ్రాంత ఉపాధ్యాయుడు కేజే రమేష్‌కు తెనాలి పట్టణంలో పద్మభూషణ్ శ్రీ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ వారు 'కవిరత్న' బిరుదుతో విశిష్ట పురస్కారం అందజేశారు. సమితి అధ్యక్షులు పెద్దిటి యోహాను, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు, ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, మేళం భాగ్యరావు తదితరులు పాల్గొన్నారు. కవి కేజే రమేష్ ఇంతవరకు పదికి పైగా గ్రంథాలు రచించారు. వీరు రచించిన వినుకొండ నుంచి విశ్వనారుడు, దేవునితో మహాప్రాయణం, విశేష ప్రాచుర్యం పొందాయి. వీరికి పురస్కారం లభించటం పట్ల పలువురు అభినందనలు అందజేశారు.

ఘనంగా నాగుల చవితి

విశాలాంధ్ర-చెరుకుపల్లి : నాగుల చవితి పర్వదినాన్ని మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం తెల్లవారుజాము నుంచి శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చెరుకుపల్లి గొల్లపల్లి వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం గూడవల్లిలో భక్తులు వేలాదిగా తరలివెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. పుట్టల వద్ద దేవాలయాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. శనివారం 10 గంటల వరకే చవితి గడియలు ఉండటంతో భక్తులు తెల్లవారుజామునుంచే పుట్టల వద్ద బారులు తీరారు.

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : నాగులచవితి పండుగ వేడుకలు శనివారం విజయపురిసౌత్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచే భక్తులు భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా స్థానిక నాగేంద్రస్వామి దేవాలయం, పేటేరు అమ్మవారి దేవాలయం, డౌన్ మార్కెట్, సాగర్ క్యాంపులో ఉన్న పుట్టలలో సలివిడి, గుడ్లు, పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం నాగేంద్రస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో 1000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

స్థాయికి తగిన బోధన ఉపయుక్తం

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : స్థాయికి తగిన బోధన శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్తమని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. పిట్టలవానిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముగిసిన రెండో విడత స్థాయికి తగిన బోధన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అయన పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అందరూ పాఠశాలలో చక్కగా అమలు పరచడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వెనుకబడిన విద్యార్థుల స్థాయిని పెంచడానికి గట్టిగా కృషి చేయాలని అయన సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి యూనిసెఫ్, ప్రథమ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ యు.వి అనంత రామ్, బి.నాగాంజనేయులు, బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సముద్ర స్నానాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : కార్తీక మాసం సందర్భంగా సముద్ర స్నానాలకు అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేపట్టాలని ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల, హరినాథ్ బాబు, జెడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య సూచించారు. ఈ విషయమై శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వారు సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిజాంపట్నం హార్బర్, దిండి పరిశావారిపాలెం బీచ్‌లకు అధిక సంఖ్యలో భక్తులతో పాటు కార్తీక పౌర్ణమికి అశేషంగా మాలాధారణ స్వాములు వచ్చే అవకాశం ఉన్నం దున భద్రతా ఏర్పాట్లు ముమ్మరం చేయాలన్నారు. ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించాలన్నారు. శానిటరీ సేవలు, వైద్య సిబ్బంది ఆరోగ్యసేవలు, 104 సదుపాయాలు ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్ళను, వాలంటీర్లను సిద్ధపరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఎం.శిరీష, ఎంపీడీఓ ఎన్.నాగలక్ష్మి, నిజాంపట్నం, అడవులదీవి ఎస్ఐలు రోశయ్య, ఎస్.రమేష్, ఎంపీటీసీ నాజర్ ఖాన్, బోటు యూనియన్ ప్రెసిడెంట్ కన్నా శ్రీను, సర్పంచులు పోలేరమ్మ, రాంబాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలి

విశాలాంధ్ర-దుర్గి : సర్టిఫికెట్ల మంజూరులో ఖచ్చితంగా మార్గదర్శకాలు పాటించాలని తహశీల్దార్ జి.రమేష్ కుమార్ డిజిటల్ అసిస్టెంట్లను ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో శనివారం మండల సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ మ్యుటేషన్లు, విద్యార్థుల సర్టిఫికెట్స్ చేసేటప్పుడు రెవెన్యూ రూల్స్ అనుగుణంగా పనిచేయాలేగాని, అనధికార వ్యక్తులు చెప్పారని నిబంధనలు అతిక్రమించి పనిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజాకర్షణ ఉన్న నాయకులకే టికెట్ కేటాయించాలి: వెంకటరెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల : రాబోవు ఎన్నికల్లో వైసీపీ 175 స్థానాలు కైవసం చేసుకోవాలంటే ప్రజాకర్షణ,వ్యక్తిత్వం, విశ్వసనీయత ఉన్న నాయకులకే టికెట్ కేటాయించాలని మాజీమంత్రి, వైసీపీ నాయకులు గాదె వెంకటరెడ్డి అభిప్రాయపడ్డారు. బాపట్లలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన జనరంజకంగా ఉందని, సంక్షేమ పథకాలకు ప్రజలు బాగా ఆకర్షితులయ్యారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,క్రిస్టియన్, మైనార్టీల్లో వైసీపీ ప్రభుత్వంపై విశేష ఆదరణ ఉందన్నారు. బాపట్ల మున్సిపల్ ఎన్నికలు నేటికి జరగపోవటం ప్రజాస్వామ్య వ్యవస్థలో సరికాదని తెలిపారు. ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు త్వరితగతిన పరిశీలించి ఉన్న సమస్యలను నివృత్తి చేసి ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్పందన కార్యక్రమంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు హర్షణీయమన్నారు. 2011లో బాపట్లలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుమారు 2,600 మందికి నివేశన స్థలాల పట్టాలిచ్చానని తెలిపారు. కానీ ఆ స్థలాలపై కోర్టు కేసులు పెట్టినప్పటికి న్యాయమూర్తి కలెక్టర్ ద్వారా పరిశీలించలేకపోవటం బాధాకారం అన్నారు. ఆసైన్డ్ భూముల విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో కొంతమంది అసైన్డ్ భూములకు కూడా పట్టాలు తీసుకున్నారని అధికారులు ఆ భూములపై అధికారులు దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైసీపీనాయకులు జిట్టా శ్రీనివాసరావు, అల్లం గోపికృష్ణ, జి.గిరిజారాణి, డి.ప్రసన్నకుమార్, కుంచాల వీరరాఘవరెడ్డి పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యాలు లేకుండా చూడాలి: కోన

విశాలాంధ్ర - బాపట్ల : కార్తీకమాసంలో సూర్యలంక సముద్రతీరానికి వచ్చే భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి తెలిపారు. బాపట్ల మున్సిపల్ సమావేశ మందిరంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ ప్రత్యేకంగా పారిశుద్ధ్యం, మెడికల్ ఎమర్జెన్సీ వియషంలో అలెర్ట్‌గా ఉండాలని చెప్పారు. ఈ ఏడాది సూర్యలంక సముద్ర తీరానికి లక్షల సంఖ్యలో భక్తులు, యాత్రికులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అటవీ భూముల్లో స్థలాలను సిద్ధం చేయాలని సూచించారు. తీరంలో స్నానాలు ఆచరించే భక్తులు ప్రమాదాలకు గురికాకుండా ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ పర్యవేక్షిస్తూ గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ భక్తులకు, పర్యాటకులకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. తీరానికి సమీపంలో 5 ప్రదేశాల్లో పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసు సిబ్బంది గస్తీ పై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎమర్జెన్సీ వైద్యం అందించే విధంగా ఉంచాలన్నారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్. మాట్లాడుతూ 400 మంది సిబ్బందితో కార్తీకమాసంలో బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. బైపాస్ రోడ్డును వినియోగించుకొని ట్రాఫిక్ డైవర్షన్ చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎ.భానుప్రతాప్, ఐసిడిఎస్ పీడీ శైలజ, డీపీవో రమేష్, డీఎల్పీవో పులి శరత్‌బాబు, డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులున్నారు.

పోటీలకు 52 మంది ఎంపిక

విశాలాంధ్ర-శావల్యాపురం : శావల్యాపురం మండలం నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు 52 మంది విద్యార్థులు ఎంపికయ్యారని స్కూల్ గేమ్స్ మండల కన్వీనర్ రాగుల రాధాకృష్ణమూర్తి శనివారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినుకొండ లయోలా పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో అండర్-14, 17 విభాగాల్లో బాలురు, బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన శావల్యాపురం జడ్పీ పాఠశాల విద్యార్థులు 27 మంది, పొట్లూరు జడ్పీ పాఠశాల విద్యార్థులు 05 మంది, వేల్పూరు జడ్పీ పాఠశాల విద్యార్థులు 10 మంది, మతుకుమల్లి జడ్పీ పాఠశాల విద్యార్థులు 08 మంది, కారుమంచి జడ్పీ పాఠశాల విద్యార్థులు 02 మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శనివారం విద్యార్థులను హెచ్ఎంలు పులిపాటి శ్రీనివాసరావు, మర్రి విజయ్ భాస్కర్, కనిగిరి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, శంకర రంగారావు. వ్యాయామోపాధ్యాయులు, పీసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

తండా విద్యార్థినికి ఐఐఐటీలో సీటు



విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల పరిధిలోని శ్రీరాంపురం తండా గ్రామానికి చెందిన మెరాజ్యోత్ ఆషా శ్రీకాకుళం ఐఐఐటీలో సీటుకు ఎంపికైంది. పదవ తరగతిలో అషా 535 మార్కులను పొందింది. ఈమె అమరావతిలోని అంబేద్కర్ బాలికల పాఠశాలలో విద్య అభ్యసించింది. తమ కుమార్తెకు ఐఐఐటీలో సీటు రావటం చాలా సంతోషంగా ఉందని తండ్రి స్టేట్ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ మెరాజ్యోత్ హనుమంతు నాయక్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సీటు సంపాదించిన ఆషాని గ్రామస్తులు అభినందించారు.

ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 31 తేదీన ఎర్రబాలెం ఆప్కో తోటలో గల చేనేత రాష్ట్ర కార్యాలయం వద్ద చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ తెలిపారు. శనివారం ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పాత మంగళగిరి మగ్గాల షెడ్యూల్లో చేనేత కార్మికులను కలిసి వివరించారు. నేతన్న నేస్తం పథకం చేనేత కార్మికులందరికీ వర్తింపజేయాలని, జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని, చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని తదితర డిమాండ్స్‌తో ఈ ధర్నా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ధర్నాలో చేనేత కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకటేశ్వరరావు, డి.రామారావు, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్వాముల నగర సంకీర్తన

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గిలో కార్తీక మాసం, నాగులచవితిని పురస్కరించుకుని నగర సంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు వెలిదండి శ్రీనివాసరావు, భీమా అంజిబాబు, శ్రీపతి వీరనారాయణ, బండ్ల అప్పారావు, చక్రవర్తి శ్రీనివాసరావు, చెన్నుపాటి సాయి వినయ్, సంగినేడి మల్లిఖార్జునరావు, కటారు ఆంజనేయులు, రేవళ్ళి సాయి పాల్గొన్నారు.

వైద్య వృత్తి దేవుడిచ్చిన వరం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : వైద్య వృత్తి దేవుడిచ్చిన వరంలాంటిదని, రోగులు వైద్యుడినే దేవుడిగా భావిస్తారని అలాంటి వైద్య వృత్తికే ప్రదీప్‌కుమార్ వన్నె తెచ్చారని ఎంపిపి డి.లలితకుమారి, జడ్పిటిసి సభ్యురాలు టి.ఉదయ భాస్కరి కొనియాడారు. 104 మండల వైద్యాధికారిగా ఎనలేని సేవలు అందించిన కొడాలి ప్రదీప్‌కుమార్ బదిలీపై వెళ్లారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా సత్కార సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ పేదలకు వైద్యాన్ని చేరువ చేసి నందుకుగాను ఉత్తమ వైద్యుడు అవార్డు దక్కించుకున్నారన్నారు. డాక్టర్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ నాకు అందించిన సహాయ సహకారాలు మరువలేనివన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల అండతో గ్రామాల్లో పేదలకు వైద్యాన్ని అందించగలిగానన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైద్యురాలు పద్మజ, సిహెచ్ఓ మాతయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు

విశాలాంధ్ర-నూజెండ్ల : గ్రామాల్లోని రోగులకు సైతం ఉన్నతమైన వైద్య సేవలను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సర్పంచ్ కంచర్ల వెంకటేశ్వర్లు(బాబు) అన్నారు. మండలంలోని ములకలూరు గ్రామ సచివాలయం పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని బుధవారం సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జి.మాల కొండయ్య మాట్లాడుతూ పల్లెల్లోని పేద ప్రజలకు సైతం ఉన్నతమైన వైద్యసేవలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. 14 రకాల పరీక్షలతో పాటు 67 రకాల మందులను ఉచితంగా ప్రభుత్వం అందజేస్తున్నదని అన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను సందర్శించి వారికి ఆరోగ్య సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సీహెచ్ సూర్యప్రసాద్, 104 వైద్యాధికారి బద్రునాయక్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు(బీవీ రావు), హెచ్‌వీ అంజమ్మ, ఏఎన్ఎం మహాలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ శివాంజలి, డీఈఓ సందీప్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా చవితి వేడుకలు

విశాలాంధ్ర-కొల్లూరు: నాగుల చవితి పర్వదినోత్సవ వేడుకలు కొల్లూరు మండల వ్యాప్తంగా శనివారం అత్యంత వైభవంగా జరిగాయి కొల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు తెల్లవారుజామున పుణ్య స్నానాలు ఆచరించి చవితి వేడుకల్లో పాల్గొన్నారు.ఆయా గ్రామాల పరిధిలోని నాగేంద్రుని పుట్ట వద్ద అధిక సంఖ్యలో భక్తులు చేరుకొని పూజలు నిర్వహించటం తో పాటు నాగేంద్రునికి పాలు గుడ్లు, సమర్పించి తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు